neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 04 సోమవారం, మే 2026 సంపుటి : 15 సంచిక :358 పేజీలు 12 వెల : 5/-

## ఆర్టీసీ సిబ్బంది గొడవలు పెట్టుకోవద్దు

ఖమ్మం, మెదక్, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లెందు లాంటి కొన్ని డిపోలు ఎందుకు నష్టాల్లో నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్‌లు సమీక్షించాలని ఆదేశించారు. ఆర్టీసీ యాజమాన్యం సిబ్బంది సమస్యలు సావధానంగా వినాలని సూచించారు. టిక్కెట్లకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు, సమస్యలు ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.



## ఆర్టీసీ సిబ్బంది గొడవలు పెట్టుకోవద్దు

- అధికారులు డ్రైవర్లు, కండక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని సూచన
- ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నమంత్రి
- నష్టాల్లో ఉన్న డిపోలు సమీక్షించుకోవాలన్న మంత్రి

ఆర్టీసీ సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ అధికారులు కూడా కిందిస్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని అన్నారు. స్నేహ పూర్వకంగా ఉండి వారితో పనిచేయించుకోవాలని తెలిపారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు.

## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర ఫలితం

# అసెంబ్లీ ఎన్నికలు కౌంటింగ్...

### - బెంగాల్, తమిళనాడుపైనే అందరి దృష్టి

- బెంగాల్, తమిళనాడు సహా ఐదు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం
- ఎగ్జిట్ పోల్స్‌లో బెంగాల్‌లో బీజేపీ, కేరళలో యూడీఎఫ్‌కు మొగ్గు, హోరాహోరీ అంచనాలు
- తమిళనాడులో నటుడు విజయ్ పార్టీ టీవీకే రాకతో మారిన రాజకీయ సమీకరణాలు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద కనీవినీ ఎరుగని రీతిలో మూడంచెల భద్రతా వ్యవస్థ




దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు సమయం ఆసన్నమైంది. పశ్చిమ బెంగాల్, అసోం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ రేపు (మే 4) ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం 823 అసెంబ్లీ స్థానాల భవితవ్యాన్ని తేల్చే ఈ లెక్కింపు కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఏప్రిల్ నెలలో పలు దశల్లో ఈ రాష్ట్రాల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.



## ప్రభుత్వ పదవుల్లో 'ప్రాంతీయ' లొల్లి!

- పదవుల పంపకంపై ఉత్తర తెలంగాణ నేతల అసంతృప్తి
- కీలక పదవులన్నీ దక్షిణ తెలంగాణ జిల్లాల నేతలకేనని గుర్రు

**హైదరాబాద్, మే 2 నీలగిరి వార్త వార్త:**


కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా 'ప్రాంతీయ' చిచ్చు రగులుతున్నది. ప్రభు త్వంలో దక్షిణ తెలంగాణ నేతల ఆధి పత్యం పెరిగిపోతున్నదని, రోజు రోజుకూ తమ ప్రాభవం తగ్గుతున్నదని ఉత్తర తెలంగాణ నేతలు ఆందోళన చెందుతున్నట్టు సమాచారం. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా డిప్యూటీ సీఎం, ఒక్క ముక్కలో చెప్పాలంటే మంత్రివర్గంలో 'నంబర్ 1 నుంచి నంబర్ 6' వరకు ఉన్న నేతలంతా దక్షిణ తెలంగాణ జిల్లాల వారేననే అసంతృప్తి వ్యక్తమవుతున్నదని సచివాలయ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి ఖమ్మం నుంచి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వద్ద కీలక శాఖలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్లగొండ నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కీలకమైన శాఖలు ఉన్నాయని చెప్తున్నారు.

## కరీం నగర్ లో

# దొంగల బీభత్సం...

### కొన్ని నిమిషాల ముందు తాను అదే ప్రాంతంలో ఉన్నానన్న బండి సంజయ్

- కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో కాల్పుల ఘటన
- దోపిడీ యత్నాన్ని అడ్డుకోవడంతో సిబ్బందిపై దుండగుల దాడి
- ఈ ఘటనలో సేల్స్ మేనేజర్ సహా పలువురు ఉద్యోగులకు గాయాలు
- ఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి
- నిందితుల కోసం పోలీసుల గాలింపు, సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన





## కేసీఆర్ స్కీమ్‌లకే కాదు.. వైఎస్ఆర్ పథకాలకూ పాతరేస్తావా?

# సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటు లేఖ

14లక్షల మంది విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రద్దు చేసేందుకే చీకటి జీవో 7ను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటు లేఖ రాశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. విద్యాశాఖను విధ్వంసం చేసేందుకే నీ దగ్గర పెట్టుకున్నావా అని నిలదీశారు. కేసీఆర్ స్కీమ్‌లకే కాదు.. వైఎస్ఆర్ పథకాలకూ పాతరేస్తావా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఎరువులు కొనాలంటే యాప్.. వడ్లు కొనాలంటే ఆన్‌లైన్.. రైతుల ఇబ్బందులపై

# హరీశ్‌రావు ఆగ్రహం

కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విమర్శించారు. పేరుకే కొనుగోలు కేం ద్రాలు ప్రారంభించారు కానీ ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదని మండి పడ్డారు.ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మల్లారం వద్ద సిద్దిపేట-కరీంనగర్ రాజీవ్ రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు.




## కామారెడ్డిలోని పాత బస్టాండ్ వద్ద అగ్ని ప్రమాదం..

# 12 షాపులు దగ్ధం

**కామారెడ్డి :నీలగిరి వార్త వార్త:**

కామారెడ్డిలోని పాత బస్టాండ్ వద్ద అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బస్టాండ్ వద్ద ఉన్న 12 షాపులు అగ్నికి ఆహుతయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారామిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్‌లతో మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగనట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఘనంగా డాక్టర్ సి.హెచ్ అశోక్ కుమారుడి

# వివాహ వేడుక

- ప్రముఖులు,జర్నలిస్టుల సమక్షంలో నూతన దంపతులకు ఆశీస్సులు

**నీలగిరి వార్త వార్త:మే 03 బండ్లగూడ ప్రతినిధి**

తెలంగాణ టైగర్ పత్రిక సంపాదకులు డాక్టర్ సి. హెచ్ అశోక్ ప్రథమ పుత్రుడి వివాహ మహోత్సవం ఆదివారం నగరంలోని నాదల్ గూల్ కేవిల్ కన్వెన్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది.

# అభ్యుదయ రైతు మంగ్త నాయక్

**నాలుగు ఎకరాలలో పెసర్ల పంట సాగు**

**అధిక లాభాలు కురిపిస్తున్న పెసర్ల సాగు**

**ఎకరాకు 9 నుండి 10 క్వింటాళ్ల సాగు వరకు సాగు**

**ఎకరాకు 85 వేల పైగా ఆదాయం**

**పదివేల పెట్టుబడి తో మొదలు**

**ఆదర్శంగా నిలుస్తున్న రైతు**

దేవరకొండ నీలగిరి వార్త

వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ నూతన వ్యవసాయ వైపు అడుగులు వేస్తున్నాడు ఓ రైతు. తక్కువ పెట్టుబడి తో పంటలు పండించవచ్చని తద్వారా అధిక లాభాలు పొందవచ్చని పంట మార్పిడి ద్వారా భూసారం సారవంతం అవుతుందని గ్రహించి నూతన వంగడాలతో లాభసాటి వ్యవసాయంతో రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు దేవరకొండ మండలంలోని రైతుగొట్టిముక్కల కొర్ర తండా రైతు కొర్ర మంగ్త నాయక్నల్గొండ జిల్లా దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల కొర్ర తండాకు చెందిన రైతు కొర్ర మంగ్త నాయక్, వ్యవసాయంలో నూతన పంథాను అవలంబిస్తూ స్థానిక రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. సంప్రదాయ సాగు పద్ధతులను పాటిస్తూ, ప్రతి సంవత్సరం కొత్త రకాల విత్తనాలను ప్రయోగాత్మకంగా సాగు చేయడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.మంగ్త నాయక్ గారు ముఖ్యంగా మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి నాణ్యమైన బ్రీడర్ సీడ్ అయిన ఎం జి జి--385 రకం పేసర్లను తెచ్చి తన పొలంలో విజయవంతంగా పండిస్తున్నారు. ఈ రకం పంట సుమారు 75 రోజుల కాలపరిమితిలో సిద్ధమవుతూ, ఒక ఎకరానికి సుమారు 9 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.ప్రతి ఏడాది కొత్త రకాన్ని ఎంపిక చేసుకుని,



దానిని సమర్థవంతంగా సాగు చేయడం ద్వారా దిగుబడిని పెంచడమే కాకుండా, గ్రామంలోని ఇతర రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు. వ్యవసాయంలో మార్పు అవసరాన్ని ఆయన తన ఆచరణ ద్వారా చాటి చెబుతున్నారు.

అనిశ్చిత వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న సాగు ఖర్చులు వంటి సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, కొత్త సాంకేతికతలు మరియు మెరుగైన విత్తనాల వినియోగంపై దృష్టి సారించడం మంగ్త నాయక్ ప్రత్యేకత. ఈ క్రమంలో ఏవో రవి సహకారం ఆయనకు ఎంతో ఉపయోగపడుతోంది. విత్తనాల ఎంపిక నుండి సాగు విధానాల వరకు రవి అందిస్తున్న మార్గదర్శకత్వం ఆయన విజయానికి బలంగా నిలుస్తోంది.మంగ్త నాయక్ కృషి ఫలితంగా, ఆయన పొలం ప్రస్తుతం చుట్టుపక్కల రైతులకు ప్రేరణగా మారింది. కొత్త విత్తనాలపై ఆసక్తి పెంచుకుంటూ, రైతులు కూడా ఆధునిక పద్ధతుల వైపు అడుగులు వేస్తున్నారు.వ్యవసాయంలో నూతన ఆలోచనలు, సాంకేతికతల వినియోగం, ధైర్యంగా ముందుకు సాగే తత్వం ఉంటే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.

## కోదాడలో బ్యాడ్మింటన్ సమ్మర్ క్యాంపు ప్రారంభం.

### సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 03

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఈఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి సీహెచ్. చిన్నపరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఈఆర్ఎస్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్, అకాడమీని వారు ఘనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. కోదాడలో క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియం అందుబాటులో ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి శిబిరంలో నిపుణులైన కోచ్ల ద్వారా శిక్షణ పొందిన వారు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఈఆర్ఎస్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జాస్తి సుబ్బారావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ అభివృద్ధిపై చర్చించి ప్రస్తుత కార్యవర్గ కాలం మే నెలలో ముగుస్తున్నందున ఎండల దృష్ట్యా జూన్ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ రమేష్ కుమార్, షేక్ జాకీర్, కార్యవర్గ సభ్యులు పెదనాటి వెంకటేశ్వరరావు,మాదాల శ్రీధర్, గోపవరపు మహేష్, తూమాటి సురేష్ రెడ్డి, తోట రంగారావు మరియు కోచ్ లు ఎస్కె.ఖాజా జలీల్ అహ్మద్, లల్లు, మరియు టిల్లు క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.




## నేత్రదానంతో చూపు లేని వారి జీవితాల్లో వెలుగులు

### స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రదానం

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 03

మునగాల:కోదాడ పట్టణానికి చెందిన బేతు సావిత్రి ఆకస్మిక మరణం పొందిన నేపథ్యంలో భర్త వెంకటేశ్వర్లు, కొడుకు నరసింహారావు సామాజిక బాధ్యతతో బాధలో ఉండి కూడా తల్లి నేత్రాలను దానం చేశారు. ఆదివారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ ప్రవీణ, రాజశేఖర్ సహకారంతో ఖమ్మం నేత్రాలయం వారిని సంప్రదించి నేత్రాలను దానం చేశారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికీ 128వ నేత్రదానం చేసినట్లు తెలిపారు. మానవత్వంతో స్పందించిన కుటుంబ సభ్యులను ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ అభినందించారు.నేత్రదానం చేసేందుకు అపోహాలు విడి నలుగురికి కంటిచూపును ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.



# నిరుద్యోగ సంక్షోభంపై సమగ్ర విధాన మార్పులు అవసరం

**ఘనంగా ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవం**

నీలగిరి వార్త, సూర్యాపేట

నిరుద్యోగ సంక్షోభం పై సమగ్ర విధాన మార్పులు అవసరమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బూర సైదులు ఎడెల్లి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవంను పోరాట దినంగా పరిగణిస్తూ ఏఐవైఎఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్మ బిక్షం భవన్ వద్ద ఏర్పాటు చేసిన యువజన సంఘ జెండాను మాజీ నాయకులు బొమ్మ గాని శ్రీనివాస్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ 1959 మే 3 న ఆవిర్భవించిందని, న్యూఢిల్లీలో జరిగిన ఆవిర్భావ మహాసభలో 11 రాష్ట్రాల నుండి 250కి పైగా ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొన్నారని ఆరు రోజులపాటు జరిగిన ఈ చారిత్రాత్మక సమావేశంలో అధికారికంగా ఏఐవైఎఫ్ ఏర్పాటును ప్రకటించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు పరిశీలిస్తే ప్రభుత్వ నియామకాలు తగ్గించబడుతున్నాయని, ప్రైవేటీకరణ వేగవంతమవుతోందని, కాంట్రాక్ట్ ఉద్యోగాలు పెరుగుతున్నాయని, విద్య ఖర్చులు పెరిగి యువతపై భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి రంగంలో జాతీయ స్థాయిలో భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ ఖాళీలను నిర్దిష్ట సమయంలో భర్తీ చేయాలని, విద్య రంగంలో ఉచిత, నాణ్యమైన ఉన్నత విద్య, ఫీజుల నియంత్రణ అవసరమన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు ఇస్తూ గ్రామీణ ఉపాధి అవకాశాల పెంపుదల చేయాలని అన్నారు. యువత సంక్షేమం కోసం నిరుద్యోగ భృతి, మెంటల్ హెల్త్ సపోర్ట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఏ ఐ వై ఎఫ్ మాజీ నాయకులు బొమ్మ గాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ




దినోత్సవం సందర్భంగా దేశ యువతకు హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపుని స్తుందన్నారు. యువత సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తును కాపాడే అత్యవసర కర్తవ్యమని ఉద్ఘటించారు . ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్ కుమార్, నీలా శ్రీనివాస్, ఏఐవైఎఫ్ పట్టణ గౌరవ అధ్యక్షులు కుక్కడప్పు శౌరి, కప్పల రాము, బీసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు4

## చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు

నీలగిరి వార్త, సూర్యాపేట:

సూర్యాపేట 20వ వార్డ్ జమ్మిగడ్డలో నిర్వహించిన పడిసిరి వెంకన్న విజయ ల కుమార్తె లితిక కుమారుడు మణిదీప్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై, ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.

సూర్యాపేట పట్టణంలోని 20వ వార్డుకు చెందిన సూర్య ప్రెస్ రిపోర్టర్ పడిసిరి వెంకన్న-విజయ ల కుమారుడు, కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాపర్తి నాగరాజు, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ రహీం, బంధం విష్ణు నాని, కిరణ్, నవీన్, మనోజ్, శివ మణి, తదితరులు పాల్గొన్నారు.





## కొక్కిరేణి గ్రామంలో మే 9న"నిర్వహించే మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి

### మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, ములకలపల్లి రాములు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 03

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలోములకలపల్లి కుమారి, ప్రధమవర్ధంతి సందర్భంగా (ఎం.కె.ఆర్. ) ఫౌండేషన్ మరియు లైన్స్ క్లబ్ వారిఆధ్వర్యంలో మే 9వ తేదీన కొక్కిరేణి గ్రామంలో యశోద హాస్పిటల్, మలక్ పేట హైదరాబాద్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు హెల్త్ కాప్ లో మునగాల మండల ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు అనుభవజ్ఞులైన డాక్టర్లచే గుండె కంటి ఆర్తో స్త్రీల వైద్య నిపుణులు ప్రముఖ డాక్టర్లచే క్యాంపు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ క్యాంపులో బీపీ షుగర్ ఈసీజీ 2డికో కొలెస్ట్రాల్ పరీక్షలతోపాటు కంటి ఆర్తో స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక వైద్య బృందాలు పాల్గొంటున్నాయని వారు తెలిపారు,ఈఅవకాశం ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు ఎం.కె.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ మెడికల్ క్యాంపులో ప్రజలు,అధికసంఖ్యలో పాల్గొని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.






## క్రీడలో మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ద్రోహద పడతాయి

### ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొనికోదాడలో జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 03 :

మునగాల: క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతో ద్రోహదపడతాయని పలువురు తెలిపారు.ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా కోదాడ జర్నలిస్టులు స్థానిక కటకొమ్మ గూడెం రోడ్డు బైపాస్ గ్రౌండ్ లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ, జర్నలిస్టులు నిత్యం వార్తా విధుల్లో నిమగ్నమయి వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా ఉంటారు. అలాంటి వారికి క్రీడా పోటీలు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించినట్లయితే ఈ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారనిఅన్నారు.ఇలాంటి కార్యక్రమాలు జర్నలిస్టుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈకార్యక్రమంలో మాతంగి సురేష్, జూలూరి బసవయ్య, శ్రీకాంత్, శ్రీహరి, చరణ్, శ్రీనివాస్, మణికంఠ, కృష్ణ, వాసు తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానించిన గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

"విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి"మైనారిటీ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ హబీబ్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 03**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, శాలువాలతో ఘనంగా సన్మానించారు,ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లోముందుండాలని, గ్రామానికి తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు, ఈకార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ స్కూల్, తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.కె.హబీబ్, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, కాలేజీ లెక్చరర్ పనస ఆదినారాయణ, పనస రాజేంద్రప్రసాద్, మండల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు,





# చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో జరిగిన పడిసిరి వెంకన్న విజయ కుమార్తె లితిక, కుమారుడు మణిదీప్ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ . ఈకార్యక్రమంలో టిఆర్ పి టౌన్ అధ్యక్షులు కుంభం నాగరాజు, లింగాల సైదులు, తదితరులు పాల్గొన్నారు



# వనస్థలిపురం పనామా చౌరస్తాలో ఘనంగా జైత్ర హోటల్ ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త వార్త:**

వనస్థలిపురం పనామా చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన జైత్ర హోటల్ ను ఆదివారం రాష్ట్ర రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల కాలనీవాసులకు అందుబాటులో ఉండే విధంగా హోటల్ ప్రారంభించడం అభినందనీయమని, కస్టమర్లకు నాణ్యతతో కూడిన మంచి ఆహార పదార్థాలు అందించి వారి మన్నలను చూరగొని దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పుట్టు పంచెలు, పుట్టు ఓణీల వేడుకలు


**నిజాంపేట్, మే 3 నీలగిరి వార్త వార్త:**

కామారెడ్డిలో ఆదివారం దార్కు నిర్మల, మోహన్ రావు (మాజీ సర్పంచ్) దంపతుల మనుమలు వేదిక్ రావు, అద్వైత్ రావుల పుట్టు పంచెలు, మనుమరాళ్లు ఆరుషి, వేదాన్షిల పుట్టు ఓణీలు వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. బంధుమిత్రుల కోలాహలం మధ్య జరిగిన ఈ శుభకార్యానికి పలు ప్రాంతాల నుంచి ఆత్మీయులు విచ్చేసి సందడి చేశారు. ?ముఖ్యంగా హైదరాబాద్ నిజాంపేట్ పరిధిలోని ప్రగతి నగర్ నుంచి బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, మెరుగు రమేష్, విజయ్ రెడ్డి, సాయి గౌడ్, ప్రసాద్, నందు, సంతోష్ తదితరులు తమ సతీమణులతో కలిసి సకుటుంబంగా ఉత్సాహంగా హాజరయ్యారు. హిందూ సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుకలలో వీరంతా నూతన వస్త్రాలు ధరించిన చిన్నారులను మనసారా ఆశీర్వదించి, ఉజ్వల భవిష్యత్తుకై శుభాకాంక్షలు తెలిపారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మే 03 నీలగిరి వార్త వార్త:**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఈరోజు జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీలు మాజీ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# పాతకాల కొమురమ్మ ప్రథమ వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే కౌశిక్

**జమ్మికుంట, మే 03, నీలగిరి వార్త వార్త: :**

జమ్మికుంట పట్టణ పరిధిలో హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డితో కలిసి పాతకాల కొమురమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కౌన్సిలర్లు దిడ్డి రాము, ఫేరోజ్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, పాతకాల రమేష్, నాయకులు పూర్ణచందర్, జక్కే రవీందర్, శివ, దుర్గాప్రసాద్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారితో ఎమ్మెల్యే జిఎంఆర్ సరదా సందడి

**దేవరకద్ర, మే 3 నీలగిరి వార్త వార్త::**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆదివారం సరదా సందడి చేశారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం కొత్తమొల్గలలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్ ఆ పక్కనే ఉన్న చిన్నారిని ఎత్తుకొని సందడి చేశారు. దీంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ దృశ్యం అక్కడున్న వారందరినీ ఎంతగానో ఆకట్టుకుంది.



# ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం-కొత్తకోటలో ఏటీఆర్ కన్వెన్షన్ హాల్లో శిబిరం

**దేవరకద్ర, మే 3 నీలగిరి వార్త వార్త:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం కొత్తకోటలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక కేటీఆర్ కన్వెన్షన్ హాల్లో ఉదయం 8:30 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. కావున రక్తదానం చేసేవాళ్లు ఈ కార్యక్రమానికి హాజరై తమ రక్తాన్ని దానం చేసి రక్తం అవసరమయ్యే వారి ప్రాణాలను కాపాడాలని నిర్వాహకులు కోరారు.

# ముచ్చింతలలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం -హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, మే 3 నీలగిరి వార్త వార్త:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం ముచ్చింతలలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే అక్కడ పలు వివాహాలకు కూడా హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే జీఎంఆర్ ఆశీర్వదించారు.



# పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త వార్త:**



నీట్-యూజీ 2026 పరీక్ష దృష్ట్యా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తారా డిగ్రీ కాలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -- పోతిరెడ్డిపల్లి, కేంద్రీయ విద్యాలయం (ఒర్డినెన్స్ ఫ్యాక్టరీ) పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎస్పీ, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లను తెరవడానికి అనుమతిలేదని, అదేవిధంగా సెక్షన్-163 బి.యన్.యస్.ఎస్ (సెక్షన్-144 సి.ఆర్.పి.సి) అమల్లో ఉంటుందని, గుంపులు గుంపులుగా తిరగడం నిషేధమని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, మే 03: నీలగిరి వార్త వార్త:**

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్ల నారాయణస్వామి, తోలుపునూరి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# సుద్దాలలో ఘనంగా ఉప్పుల మల్యాల వారి గృహప్రవేశం పాల్గొన్న జిల్లా బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష


**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 03,నీలగిరి వార్త వార్త:**

పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో ఆదివారం ఉప్పుల మల్యాల కుటుంబ సభ్యుల నూతన గృహప్రవేశ వేడుకలు వైభవంగా జరిగాయి.గ్రామానికి చెందిన ఉప్పుల మల్యాల లలిత-చంద్రశేఖర్ శర్మ దంపతులు తమ నూతన గృహంలోకి ప్రవేశిస్తూ,శాస్త్రోక్తంగా సత్యనారాయణ స్వామి వ్రతం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ శుభకార్యానికి పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన గృహంలోకి అడుగుపెట్టిన దంపతులకు ఆమె పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.కొత్త ఇంట్లో ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఆ కుటుంబం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం అక్కడ ఉన్న కమంలో సుద్దాల గ్రామ సర్పంచ్ దంపతులు ఓజ్జా సమత-సంపత్ ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ అధ్యక్షులు మచ్చ రాహుల్ ప్రముఖ నాయకురాలుఆముదాల అరుణ రాంపెల్లి వార్డు సభ్యులు,కన్నం శ్రావణ్, మెరుగు సాగర్వీరితో పాటు స్థానిక మహిళలు,బంధుమిత్రులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని సందడి చేశారు.వచ్చిన అతిథులందరికీ గృహ యజమానులు సాదరంగా స్వాగతం పలికి,విందు ఏర్పాటు చేశారు.గ్రామంలో జరిగిన ఈ వేడుక ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో కోలాహలంగా సాగింది.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

**మియాపూర్ నీలగిరి వార్త .**

మియాపూర్ డివిజన్ లేక్ వ్యూ ఎన్‌క్లేవ్ కాలనీ వాస్తవ్యులు సుధీర్ కోకిలాంబ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువ, పూల మొక్కతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పెద్దలు హనుమయ్య చౌదరి , ప్రేంచంద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి,వరుణ్ ,వీరేంద్ర, బాలు తదితరులు పాల్గొని నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.



# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ డివిజన్ లేక్ వ్యూ ఎన్‌క్లేవ్ కాలనీ వాస్తవ్యులు సుధీర్ కోకిలాంబ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువ, పూల మొక్కతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పెద్దలు హనుమయ్య చౌదరి , ప్రేంచంద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి,వరుణ్ ,వీరేంద్ర, బాలు తదితరులు పాల్గొని నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.



# భారతి నగర్ లో ఘనంగా హిందూ సమ్మేళనం

**రామచంద్రపురం నీలగిరి వార్త ..**

హిందూ బంధువుల ఐక్యతతో ఎల్ఐజి భారతి నగర్ వేదికగా హిందూ సమ్మేళనం శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం ఎల్ఐజి కాలనీ భారతి నగర్ నిర్వహించడం జరిగింది , సత్య ప్రభుజీ ముఖ్యఅతిథిగా, ఆర్ఎస్ఎస్ రవి మరియు పలువురు వక్తలు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను విచ్చేసిన హిందూ బంధువులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భారతి నగర్ డివిజన్ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, సునంద, రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, తదితర బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది, ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు. నిర్వాహకులను, కార్యక్రమంలో పాల్గొని తమ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులను, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలను అభినందించారు, ఇటువంటి హిందూ సమ్మేళనాలు రాబోయే కాలంలో మరెన్నో జరగాలని కోరుకున్నారు.



# ఎల్బీనగర్ లో ఘనంగా సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ ఆసుపత్రి ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 3):**

ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీలో అత్యాధునిక సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేసి ఆదివారం ఘనంగా ప్రారంబించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి యూరాలజీ, నెఫ్రాలజీ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.ప్రత్యేకంగా యూరాలజీ, కిడ్నీ సంబంధిత చికిత్సలు ఒకే వేదికపై ఆధునిక సదుపాయాలతో అందించబడటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వైద్యరంగంలో ఇటువంటి ప్రత్యేక సంస్థలు పెరగడం సమాజ ఆరోగ్యాభివృద్ధికి దోహదపడుతుందని వెల్లడించారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ సూర్య ప్రకాష్ , వైద్య బృందాన్ని సుధీర్ రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు

# పుస్తె మెట్టెలు అందజేత

### -పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న కోన రాజశేఖర్

### -సేవాస్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం

**దేవరకద్ర, మే 3 నీలగిరి వార్త**

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, ముఖ్యంగా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లలో తనవంతు సహకారం అందిస్తున్న జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోన రాజశేఖర్ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటు కున్నారు.దేవరకద్ర మండలం అడవి అజిలాపూరం గ్రామానికి చెందిన ధనం ఆంజనేయులు యాదవ్, ధనం అంజిలమ్మ దంపతుల చిన్న కూతురు రాధ వివాహం మల్లేష్ యాదవ్ తో సంప్రదాయబద్ధంగా, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు పరిమితంగా ఉండటంతో పెళ్లి ఏర్పాట్లలో సహాయం అవసరమని భావించిన వధువు కుటుంబ సభ్యులు కోన రాజశేఖర్ ను సంప్రదించారు. దీంతో వారి ఆర్థిక పరిస్థితులు గమనించిన కోన రాజశేఖర్ దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశం మేరకు వెంటనే స్పందించి శ్రీమతి అంజిలమ్మ, అంజనేయులు దంపతుల కూతురు రాధ కు పుస్తె మెట్టెలు అందజేసి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటును అందించారు. ఈ సహాయం వధువు కుటుంబానికి ఒక పెద్ద బలం కాగా, పెళ్లి వేడుకను మరింత ఆనందంగా మారడానికి ఆస్కారం ఏర్పడింది. ఇప్పటికే అనేక పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లలో తనవంతు సహాయంగా పుస్తె మెట్టెలు అందజేస్తూ, వారి జీవితాల్లో చిరునవ్వులు పూయిస్తున్న కోన రాజశేఖర్ సేవలను స్థానిక ప్రజలు ఎంతో అభినందిస్తున్నారు. సమాజంలో అవసరమైన వారికి చేయూతనివ్వడం నిజమైన మానవతా విలువ అని ఆయన తన సహకారం ద్వారా నిరూపిస్తున్నారు. "పేదింటి ఆడబిడ్డ నవ్వు మా సంతోషం" అనే భావనతో ఆయన ముందుకు సాగుతున్నారని గ్రామస్తులు తెలిపారు. పెళ్లికూతురు రాధకు వస్తే మెట్లు అందజేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు గౌడ్, గ్రామ అధ్యక్షులు చిన్నయ్య, విష్ణు చారి, అల్లి రాజయ్య, గోవు ఆంజనేయులు, బాలే సాబ్, పందు, నక్క ఆంజనేయులు, సాయిలు, జానంపేట తిరుమలయ్య, జానంపేట రాములు, ఈద శ్రీనివాసులు, రాజేష్, హరిజన శీను, చిన్న నరసింహులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు.వారి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు నాంది పలుకుతాయని, యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. కోన రాజశేఖర్ సేవలు మరింత విస్తరించి, ఇంకా ఎక్కువ మంది అవసరమైన వారికి చేరాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి ధాన్యం నిలిచిపోయింది

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ నియోజకవర్గంలోని మూసీ రోడ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు సందర్శించారు...

ఈ సందర్భంగా రోజుల తరబడి కల్లాల్లో ఉన్న ధాన్యపు రాశులను ఆయన పరిశీలించి అక్కడున్న రైతులతో మాట్లాడారు...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతన్నల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయి...పంట వేసిన నుండి మొదలు పండించిన పంటను అమ్ముకునే వరకు అష్టకష్టాలు పడుతున్నారు...

రాష్ట్రం అంతా పరిస్థితులు ఒకలా ఉంటే నకిరేకల్ నియోజకవర్గంలో మాత్రం మరీ దారుణంగా ఉన్నాయి..ఎమ్మెల్యే ఒక నియంతలాగా, ప్రతీ విషయంలో వారి జోక్యంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఘర్షణ వాతావరణమే నెలకొన్నది...

ఎమ్మెల్యే హుకుంతో కాంగ్రెస్ పార్టీ చోటా మోటా నాయకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది...భార్య భర్తల పంచాయతీల నుండి భూమి గెట్టు పంచాయతీల వరకు షాడో పోలీసుల్లా కాంగ్రెస్ నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారు... తప్పును వేలెత్తి చూపిన అమాయక జనాలపై స్వయంగా ఎమ్మెల్యే దాడి చేస్తున్నారంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రైవేటు వ్యక్తులతో ధాన్యం కొనుగోళ్లలో దోపిడి చేస్తున్నారు...

స్థానిక ఎమ్మెల్యే ఫొటోలకు ఫోజులు ఇవ్వడం, రీల్స్ కోసం హడావుడి చేయడం తప్పా రైతులకు మేలు మాత్రం జరగడం లేదు...లారీలు సక్రమంగా రావడం లేదని, కాంటాలు సకాలంలో జరగడం లేదని ప్రశ్నించిన రైతులను తన్నిన సంఘటనలు మొన్న నార్కట్ పల్లి మండలంలో నిన్న నకిరేకల్ మండలంలో



జరిగాయి..దేశానికీ అన్నం పెట్టే రైతన్న గుండెలపై తన్నిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం..రైతుల గౌరవం, భద్రత, సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు, అధికారులు వారిపై దౌర్జన్యానికి దిగడం వారిని కాలితో తన్నడం అత్యంత దురదృష్టకరం.. రైతులపై దాడి చేసిన స్థానిక ఎమ్మెల్యే తక్షణమే యావత్ తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం...

# ఎండ తీవ్రత దృష్ట్యా వెంటనే పనివేళలు మార్చాలి- సీఐటీయు

## కార్మికుల ప్రాణాలతో చెలగాటం వద్దు - పనివేళలు మార్చాలి సౌకర్యాలు కల్పించాలి

**మంథని ప్రతినిధి మే 4 నీలగిరి వార్త**

ఆదివారం రోజున రామగుండం-టు ఏరియాలో ఓసిపి-త్రీ కృషి భవన్ నందు పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఓపెన్ కాస్ట్ కార్మికులు మరియు పరిసర ప్రాంత ప్రంణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. యాక్టింగ్ మేనేజర్ లక్ష్మణరావు ఈ వినతి పత్రాన్ని స్వీకరించారు, ?ఈ సందర్భంగా ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 43డిగ్రీల నుండి 45డిగ్రీల దాటుతున్నందున, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే పని వేళలను మార్చాలని, 100 ఎఱం చేపట్టాలని, ఎండల వల్ల రోడ్లు త్వరగా ఆరిపోయి దుమ్ము విపరీతంగా వస్తోందని, మొదటి మరియు రెండవ షిఫ్ట్ ప్రారంభ సమయంలో ణీ చేయాలని మరియు ఓసీపీ-త్రీ క్యాంటీన్ వద్ద సరిపడా చల్లని నీరు అందడం లేదు, కాబట్టి అక్కడ అదనంగా మరో ఫ్రిజ్ ఏర్పాటు చేయాలని కోరారు. ?ముఖ్యంగా గ్రౌండ్ మౌంటెడ్ కార్మికులు ఈ ఎండల వల్ల చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యాజమాన్యం స్పందించి




తక్షణమే తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో ఉల్లి మొగిలి, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ వినేష్, శివకుమార్, రాజేందర్, సంతోష్, తిరుపతి, శ్రీనివాస్ మరియు కార్మికులు అధిక సంఖ్యలో

# రాజ్యాంగం కాగితంపై గీత కాదు.. ఆచరణలో మహాశక్తి

## మల్లన్నపేట సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి-మల్లారెడ్డి

జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 3 నీలగిరి వార్త



రాజ్యాంగం అనేది కేవలం కాగితంపై రాసిన అక్షరాల కూర్పు కాదని, అది సామాన్యుడికి రక్షణ కల్పించే ఒక మహాశక్తి అని మల్లన్నపేట గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి-మల్లారెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమం ఈ వారం కూడా అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ దంపతులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ శిల్పిగా బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ఈ హక్కును కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తుచేశారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాంగేమ్ కళ్యాణ్, ఐతరవేణి మధు, చెన్నాడి కృష్ణారావు, కాడబండ వెంకన్న, గాజం గంగయ్య శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, సీపెల్లి పోశయ్య, జేరిపోతుల పోశయ్య, జేరిపోతుల సంతోష్‌తో పాటు పలువురు అంబేద్కర్ వాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో "సైబర్ క్రైమ్" ను అడ్డుకోగలం

(ఆదిలాబాద్ జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి మే 3 )

ఈ వారం సైబర్ క్రైమ్ లో 18 ఫిర్యాదులు నమోదు. ఆర్థిక నేరాలలో గంటలోపు 1930 కి సంప్రదించాలి. యువత, మహిళలు, ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు అన్ని రంగాల వారిని చేస్తున్న సైబర్ నేరగాళ్లు. జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, ఏఐ మెసేజ్ వీడియో ఫ్రాడ్, హనీ ట్రాప్, ప్రస్తుతం మనీలాండరింగ్ అంటూ మోసాలు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల ప్రజలు అప్రమత్తతతో ఉంటూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆర్థిక నేరాలు జరిగిన సందర్భంలోనైనా వెంటనే 1930కు సంప్రదించి సహాయం పొందవచ్చును తెలిపారు. ఆర్థిక నేరాలలో "గోల్డెన్ హవర్" ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న సొమ్ము తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలను నిరుద్యోగులను, యువకులను అత్యాశ చూపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో ప్రజలు సైబర్ నేరగాల ఉచ్చులో పడుతున్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని వారి మాటలను నమ్మవద్దని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జాబ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, బిజినెస్ లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, హనీ ట్రాప్, మనీలాండరింగ్ అంటూ ప్రజలను అక్షరాస్యత లేని వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని వారి మాటలను నమ్మవద్దని, ఎలాంటి సందేహాల కైనా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో నమోదైన పలు సైబర్ నేరాల కు సంబంధించిన వివరాలుజైనథ్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద సోషల్ మీడియాలో స్క్రిప్ట్ రాయడం పై ఉద్యోగం అంటూ బాధితుని వద్ద 6000 రూపాయలను మోసం చేయడం జరిగింది. ఉట్నూరు మండలంలో ఒక బాధితుని వద్ద ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని 1,95 వేల రూపాయలను మోసం చేయడం జరిగింది. ఇచ్చోడ మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ ఏపీకె ఫైల్స్ ద్వారా ఫోన్ లోని డాటా చోరీకి గురి అయ్యి బాధితున్ని తిరిగి బ్లాక్ మెయిల్ చేయడంతో ఫిర్యాదు చేయడం జరిగింది. పట్టణంలోని ఒక మహిళకు ఇంస్టాగ్రామ్ లో దుస్తులను ఖరీదు చేస్తే తిరిగి ఇచ్చే క్రమంలో, నకిలీ కస్టమర్ కేర్ ద్వారా 5000 రూపాయలను మోసపోవడం జరిగింది. మావల మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ హెల్త్ పాలసీ పేరుతో పదివేల రూపాయలను సైబర్



నేరగాళ్లు తస్కరించడం జరిగింది. ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నందున ప్రజలు వీటి పట్ల అప్రమత్తతతో వ్యవహరిస్తూ సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# శ్రమ దోపిడీ చేసే వారికి శ్రమశక్తి అవార్డులా!!

-బండ కింద చెమటను రక్తంగా మార్చే కార్మికుడికే చెందాలి శ్రమ శక్తి అవార్డు!!
-ఈ నియమాన్ని ప్రభుత్వ మరిచిందా ??
కార్మిక నాయకులు మరిచారా?
- పలుకుబడి కలిగిన మంత్రులు మరిచారా??
-శ్రమశక్తి అవార్డు గ్రహీతల ఖద్దరు దుస్తులపై
కార్మిక వర్గం తీవ్ర ఆరోపణలు
-కార్మికుల పక్షాన తీవ్రంగా విమర్శిస్తున్న హెచ్ఎంఎస్ యూనియన్
-హెచ్ఎంఎస్ యూనియన్ ఏపీ ఏ ఉపాధ్యక్షులు శాంతి స్వరూప్
-డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోషిక అశోక్

గోదావరిఖని మే 03 నీలగిరి వార్త





రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తూ చెమటనే రక్తంగా మార్చి బండ కింద పనులు చేస్తూ నిత్యం పుట్టి పెరిగేలాంటి పనులు చేస్తున్న కార్మికులకు శ్రమశక్తి అవార్డు ఇవ్వాలనేది నియమావళి ఈ శ్రమ శక్తి అవార్డు గ్రహీతలను ఎంపిక చేయడం కోసం ప్రత్యేకంగా అన్ని రంగాల నేర్పలలతో కలిసి కమిటీ వేయడం జరుగుతుంది. ఇది 80వ దశకం వరకు ఈ పద్ధతి ప్రకారంగానే శ్రమశక్తి అవార్డులను ప్రధానం చేసేవారు అప్పుడు అసలైన కార్మికులకి శ్రమశక్తి అవార్డు వస్తే టోటల్ ఆ పరిశ్రమలోనే ఎంతో సంతోషం ఆనందాలు వెల్లి విరిసేటివి. కానీ 90వ దశకం నుండి ఈ శ్రమశక్తి అవార్డులను గ్రహీతలను ఎంపిక చేయడంలో ప్రభుత్వ ఆధిపత్యం కార్మిక శాఖ మంత్రిగా చొరవతో ఈ పద్ధతినే పక్కకు పెట్టి వారికి అనుకూలంగా ఉండే వారికి ఏనాడు కూడా కష్టించి పని చేయని వారికి ఖద్దరు చొక్కాలు వేసుకొని కాలికి బురద అంటకుండా తిరిగేవారికి ఈ శ్రమశక్తి అవార్డులు వస్తున్నాయని అపవాదాలు కొనసాగుతూనే వస్తున్నవి రెండు రోజుల క్రితం జరిగిన శ్రమ శక్తి అవార్డు గ్రహీతల్లో సింగరేణి సంస్థకు చెందిన వారు ఒక్కనాడు కూడా బండ కిందికి దిగి పని చేసింది లేదు ఒక్కనాడు కూడా తట్టా చెమ్మస్ పట్టుకొని బొగ్గు పేల్లలు ఎత్తుకొని డబ్బులు నింపినది లేదు ఒక్కనాడు కూడా కార్మికుల కష్టాలను వారి సంక్షేమాన్ని గమనించింది లేదు చర్చించింది లేదు అలాంటి వారికి అలాగే వారంతా కూడా యాజమాన్యం తొత్తులుగా ప్రభుత్వ కార్మిక శాఖ నాయకులకు తొత్తులుగా యాజమాన్యంకు తొత్తులుగా కొనసాగుతూ ఉన్న వారికే ఈ అవార్డులు ఇవ్వడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదంటూ హెచ్ఎంఎస్ ఏపీఏ ఉపాధ్యక్షులు శాంతి స్వరూప్ అలాగే హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోశిక అశోకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ యూనియన్ నాయకులతో పాటు మిగతా యూనియన్ నాయకులు కూడా ఈ అవార్డు గ్రహీతలకు ఇచ్చిన శ్రమశక్తి అవార్డులపై తీవ్రంగా ఆరోపణలు చేస్తున్నారు ఒకే యూనియన్ ఐ ఎన్ టి సి కి చెందిన నలుగురికి ఈ శ్రమశక్తి అవార్డులు రావడం వెనుక కార్మిక శాఖ మంత్రి రాష్ట్ర ప్రభుత్వం ది రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న గుర్తింపు సంఘాల నాయకుల ఆలోచన విధానం పైనే వచ్చిందని ఆరోపణలు తీవ్రంగా అన్ని గనుల పైన చర్చ జరుగుతుంది ఇది ఇలా ఉంటే ఏఐటీయూసీ , బి ఎం ఎస్, సి ఐ టి యు ఐఎఫ్టియు లాంటి సంఘాల నాయకులు ఎప్పుడైనా కొంత మేరకు కొందరికి న్యాయం జరిగేది కానీ ఈసారి వచ్చిన నాలుగు శ్రమశక్తి అవార్డులు కేవలం ఐఎన్టిసి యూనియన్ కి అందులో మంత్రికి వత్తాసు పలికే వారికి ఆ సంఘ నాయకుడికి వత్తాసు పలికే వారికి ఇవ్వడం సిగ్గుచేటుగా ఉందని వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు శ్రమశక్తి అవార్డు గ్రహీత అంటే ఎంతో విలువైన అటువంటి పరిస్థితి అలాంటి వాటిని తుంగలో తొక్కి ఖద్దరు బట్టలు వేసుకొని తెల్లటి షూస్ వేసుకొని బట్టలకు బొగ్గు దుమ్ము పడకుండా అంటకుండా తిరిగేవారికి ఏసీ కార్లు తిరిగేవారికి ఇవ్వడం వెనుక సింగరేణి టోటల్ చరిత్రలోనే కార్మిక రంగం అంతా కూడా తీవ్రంగా విమర్శిస్తుంది వ్యతిరేకిస్తుంది. దీనిపై ఒకసారి మళ్లీ పునరాగం చేయాలని అందరూ కూడా విజ్ఞప్తి చేస్తున్నారు హెచ్చరిస్తున్నారు శ్రమశక్తి అవార్డు పొందిన గ్రహీతలో రాష్ట్ర ప్రభుత్వంలో ఒక ప్రముఖ పాత్ర పోషించే నాయకుడి పిఏ వికాస్ యాదవ్ అలాగే కార్మిక శాఖ మంత్రికి అతి దగ్గర పిఏ మల్లికార్జున్ అలాగే ఆర్.జి.3 ఐఎన్టిసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి శ్రీరాంపూర్ ఐఎన్టిసి వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు లకు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో మీరు కార్మికులకు చేసిన సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేకత ఏమిటో ఏ కారణం మీద వీరికి అవార్డులు ఇచ్చారుయాజమాన్యం తప్పకుండా శ్వేత పత్రం రిలీజ్ చేయాలని వీరి డిమాండ్ చేస్తున్నారు

# మైనర్ బాలికపై లైంగిక వేధింపులు మరియు బెదిరింపులకు పాల్పడిన నిందితుడి అరెస్ట్ - పోక్సో చట్టం కింద కేసు నమోదు.

(హైదరాబాద్ నీలగిరి వార్త దినపత్రిక ప్రతినిధి మే 3

గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ బజార్ ప్రాంతంలో ఒక మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తక్షణమే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

ఏప్రిల్ 30, 2026 అర్ధరాత్రి సమయంలో బాధితురాలు తన తండ్రి మరియు అత్తతో కలిసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం: తేదీ మరియు సమయం: ఏప్రిల్ 28, 2026, మధ్యాహ్నం సుమారు 14:30 గంటలకు. నిందితుడు: శైలేందర్ సింగ్. ఘటన: బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయం చూసి నిందితుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. నిందితుడు బాధితురాలి తమ్ముళ్లకు "టీ పొడి" తీసుకురావాలని డబ్బులిచ్చి బయటకు పంపాడు. వారు వెళ్ళిన తర్వాత బాధితురాలి బెడ్ రూమ్‌లోకి ప్రవేశించి:1. ఆమెపై భౌతిక దాడికి దిగి, బలవంతంగా లొంగదీసుకుని ఆమె శీలాన్ని భంగపరిచేలా ప్రవర్తించాడు.

2. బాధితురాలు కేకలు వేయకుండా నిందితుడు ఆమె నోరు గట్టిగా నొక్కిపెట్టాడు. దీనివల్ల ఆమెకు ఊపిరి అందక కాసేపు స్పృహ కోల్పోయింది.

3. అనంతరం ఈ విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించడమే కాకుండా, బాధితురాలి కుటుంబ సభ్యులు నిలదీసినప్పుడు తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని వేడుకున్నాడు.

ఏప్రిల్ 30వ తేదీ తెల్లవారుజామున 01:00 గంటలకు అందిన రాతపూర్వక ఫిర్యాదుపై గోషామహల్ పోలీసులు తక్షణమే స్పందించి, క్రైమ్ నెం. 151/2026 కింద ఈ క్రింది సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు: భారతీయ న్యాయ సంహిత (దీచీూ): సెక్షన్లు 74, 75, 76 (లైంగిక వేధింపులు మరియు శీలాన్ని భంగపరచడం), 351 మరియు 352 (నేరపూరిత బెదిరింపులు మరియు దాడి). పోక్సో చట్టం: సెక్షన్ 7 తో కలిపి సెక్షన్ 8 (మైనర్లపై లైంగిక దాడి) బాధితురాలికి మరియు ఆమె కుటుంబానికి న్యాయం చేకూర్చేందుకు పోలీసులు అన్ని చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. మహిళలు మరియు చిన్నారుల భద్రతకు తాము కట్టుబడి ఉన్నామని, ఇటువంటి దారుణమైన నేరాలు జరిగినప్పుడు ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

# బండ్ల గణేష్ కూతురు నిచ్చితార్ధ వేడుకకు హాజరైన టిఆర్ఎస్ యువ నేత వై.రవీందర్ యాదవ్

(హైదరాబాద్నీలగిరి వార్త దినపత్రిక ప్రతినిధి మే 3 )

ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ కూతురు జననీ నిచ్చితార్థ వేడుకలో షాద్ నగర్ బిఆర్ఎస్ యువ నాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో దంపతులు కాబోయే జనని రవితేజలను ఆశీర్వదించారు. పార్క్ హయాత్ హోటల్ లో జరిగిన ఈ వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై వారికి శుభాభినందనలు తెలియజేశారు.



# రోడ్డు భద్రతకై డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు: 445 కేసులు నమోదు

(హైదరాబాద్: నీలగిరి వార్తం దినపత్రిక ప్రతినిధి మే 3 )

నగరంలో రోడ్డు భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మే 01, 2026 మరియు మే 02, 2026 తేదీల్లో రెండు రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 445 మంది డ్రైవర్లు పట్టుబడ్డారు.

వాహనాల వారీగా వివరాలు:

పట్టుబడిన వారిలో 371 మంది ద్విచక్ర వాహనదారులు (ుషశీ-ష్ట్రవవశ్రీవతీం), 26 మంది త్రిచక్ర వాహనదారులు (ుష్ట్రతీవవ-ష్ట్రవవశ్రీవతీం) మరియు 48 మంది నాలుగు చక్రాల వాహనాలు (ఖీశీబతీ-ష్ట్రవవశ్రీవతీం) లేదా ఇతర వాహనాల డ్రైవర్లు ఉన్నారు.

మద్యం స్థాయిల (దీూజ ూవజవశ్రీం) వివరాలు:నమోదైన కేసుల్లో రక్తంలో ఆల్కహాల్ శాతం (దీూజ) ఆధారంగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:30-50: 99 కేసులు51-100: 173 కేసులు

101-150: 100 కేసులు

151-200: 42 కేసులు

201-250: 11 కేసులు

251-300: 12 కేసులు

300 పైన: 08 కేసులుమద్యం సేవించి వాహనాలు నడిపే నిబంధనల ఉల్లంఘనపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని (్గవతీశీ ుశీశ్రీవతీఙఅషవ), ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు అందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు



# కామారెడ్డి లో భారీ అగ్నిప్రమాదం

### తీవ్ర విషాదాన్ని మిగిల్చిన చిరు వర్తక వ్యాపారులకు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్ పాత బస్టాండ్ ప్రాంతంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన ఈ ప్రమాదంలో సుమారు 18 పండ్ల దుకాణాలు, పాన్ షాపులు మరియు టీ దుకాణాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.
ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వ్యాపారులు తమ ఆస్తులను కాపాడుకునేలోపే భారీ నష్టం వాటిల్లింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కుమారుడు, రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఆయనతో పాటు డిసిసి మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, ఇప్ప శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన మహమ్మద్ ఇలియాస్, జరిగిన నష్టాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లి, బాధితులకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదంలో ఆస్తి కోల్పోయిన వ్యాపారులను ఆదుకోవడానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనతో పాత బస్టాండ్ ప్రాంతంలో ఆర్థికంగా ఆధారపడిన పలువురు చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తరపున బాధితులకు నష్టపరిహారం అందెల కృషి చేస్తామన్నారు.



# కామారెడ్డి పట్టణ అధ్యక్షునిగా ఐరేణి సందీప్ కుమార్ నియామకం

### షబ్బీర్ అలీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సందీప్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన ఐరేణి సందీప్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ,తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు ప్రత్యేకంగా షబ్బీర్ అలీ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ కి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను ఒక గౌరవంగా, మరింతగా ఒక బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, నియమాలకు కట్టుబడి పని చేస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, కార్యకర్తలతో కలిసి ప్రజలకు చేరువయ్యే విధంగా సేవలందిస్తానని సందీప్ కుమార్ ధృడంగా తెలిపారు.





# అగ్నిప్రమాద ఘటనాస్థలిని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్.





### అగ్నికి ఆహుతైన దుకాణాలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో శనివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని ఇందిరాచౌక్ వద్ద గల పూల దుకాణాలు, పండ్ల దుకాణాలు, హోటల్స్ అగ్నికి ఆహుతయ్యాయి. శనివారం రాత్రి ఎప్పటిలాగే చిరు వ్యాపారులు దుకాణాలు మూసివేసి ఇళ్లకు వెళ్లిపోయారు. అయితే అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఆ మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో పక్కనున్న 18 షాపులకు వ్యాపించాయి. దాంతో మంటల వ్యాప్తి ఎక్కువైంది. వేసవికాలం కావడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగి ఒకదాని తర్వాత మరొక షాపులకు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే షాపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే షాపుల పక్కన చెత్తకుప్పకు నిప్పంటుకుని పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు మంటలు వ్యాపించి ప్రమాదం సంభవించి ఉండవచ్చున్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు షార్ట్ సర్క్యూట్ ఏదైనా జరిగి ఉంటుందా అనే కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన మున్సిపల్? చైర్‌పర్సన్‌అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి ఘటనాస్థలికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందించేలా చూస్తామని ధైర్యం చెప్పారు. ఇందిరాచౌక్ వద్ద గత కొన్నేళ్లుగా చిరు వ్యాపారులు పూల దుకాణాలు, చిన్నపాటి హోటళ్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రధాన కూడలి కూడా కావడంతో వ్యాపారం జోరుగా సాగుతోంది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పూల ఆర్డర్ల కోసం పూల స్టాక్ తెప్పించుకున్నట్టుగా తెలుస్తోంది. ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదంతో చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారు. జీవనోపాధి కోల్పోవడంతో తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# స్మశాన వాటిక ల అభివృద్ధికి సదర్ సంఘం సమావేశం ఏర్పాటు

### టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సదర్ సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.
కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన స్మశాన వాటికల అభివృద్ధికి సదర్ సంఘం సమావేశం ఏర్పాటు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, వివిధ కుల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని శిథిలవ్యవస్థలో ఉన్న వైకుంఠ దామాల అభివృద్ధి పునరుద్ధణ చేపట్టాల్సిన అవసరం ఉందని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీల కుల సంఘాలకు అతీతంగా స్మశాన వాటిక అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ముందుకు వచ్చిన ప్రముఖ వ్యాపారవేత తిమ్మయ్య గారి సుభాష్ ని అభినందిస్తున్నామని సేవా కార్యక్రమంలో ముందుకు రావడం సంతోషంగా ఉందని ఆయన ఆధ్వర్యంలో స్మశాన వాటికలకు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని సదర్ సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కులాల సంఘం అధ్యక్షులు, చింతల రమేష్, అశోక్ యాదవ్, రాజు గౌడ్, అన్నారం మోహన్ రెడ్డి, భూమేష్, కురుప మహేందర్, శ్రీ కొండ నారాయణ, బెజ్జని సుదర్శన్, మన కంటి శ్రీనివాస్,నర్సల్లా మహేష్, సాయికుమార్, గుమ్మల వారి రవి, కూటాడి అంజయ్య, కపిల ప్రభాకర్, మౌరపు సంజీవ్, అర్జున్ రావు, వడ్డే సుదర్శన్, రాజు, నరేష్, సంతోష్, చేవెళ్ల రాజు, పుల్లూరి సతీష్, రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లేష్ మోహన్, పైడి రామ్ రెడ్డి, మారుతి ఉన్నారు.





# కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం.

### ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

గన్నేరువరం మండలంగునుకుల కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అజయ్ వర్మ , పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో, సుప్రీమ్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివ కుమార్ విచ్చేసి ప్రారంభించారు. లండన్‌లో శిక్షణ పొందిన డా. తిరుపతి సిరవేణి ఆధ్వర్యంలో గ్రామస్తులకు బిపి, షుగర్, సి బి పి, ఈ సి జి, పరీక్షలు ఉచితంగా చేసి, మందులు అందజేశారు. ఉదయం ప్రారంభమైన ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనజిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ "న్యాయం, ఆరోగ్యం రెండూ ప్రతి పౌరుడి హక్కు. అని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలనీ, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన. నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్ అజయ్ వర్మ మాట్లాడుతూ, " గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తమ పాలకవర్గం కృషి చేయాలనే ఆలోచనతో ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి మా ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని , కరీంనగర్ వెళ్లలేని పేద ప్రజల కోసమే ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. జిల్లా జడ్జి శివకుమార్ ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించడం



సంతోషకరంగా, గర్వంగా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన సుప్రీమ్ హాస్పిటల్స్ యాజమాన్యానికి, డాక్టర్ తిరుపతి కి ధన్యవాదాలు" తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ లింగంపల్లి నాగరాజు ,న్యాయవాదులు తుమ్మ ప్రభాకర్ జేరిపోతుల మహేందర్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**దేవరకద్ర, మే 3 నీలగిరి వార్త**


మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మరియు భూత్పూర్ మండలాల్లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేశఖండన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్

**నారాయణఖేడ్ మే 3 నీలగిరి వార్త .**

నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ చందఖాన్ పల్లి కౌన్సిలర్ పత్రి రామకృష్ణ ముదిరాజ్ కుమారుని కేశఖండన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు బాణపురం రాజు ముదిరాజ్. మహేష్ చౌహాన్ కౌన్సిలర్స్. దావీద్ యూత్ కాంగ్రెస్ నేత తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలు తగిన గుర్తింపు ఎప్పటికి ఉంటుందని టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యునిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్టీసీ కార్మిక పరిషత్ ప్రధానకార్యదర్శి, జేఏసీ కో కన్వీనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు ఆయనను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఎంకే బోస్, బి.యాదగిరి, ధనరాజ్, సుదర్శనం, ఇంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు..



# శ్రీ భీమేశ్వర స్వామి దర్శనానికి శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. తరువాత స్వామివారి మండపంలో శేషవస్త్రం లడ్డూ ప్రసాదం అందించి ఆశీర్వచనాలు అందించారు




# వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపురం గ్రామ నివాసి అయిన యూట్యూబ్ కళాకారుడు విన్నారం సతీష్ రాజశ్రీ ప్రథమ పుత్రిక వివాహ కార్యక్రమము పట్టణంలోని తాటికొండ రాజమల్లయ్య ఫంక్షన్ హాల్ లో పెళ్లికూతురు దాక్షాయిని రచన కుమారుడు నరేందర్ వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మరియు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల విభాగం ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ వివాహ అనంతరము నూతన వధూవరులను ఆశీర్వదించారు పెళ్లికూతురు బంధువులు పెళ్లి కుమారుని బంధువులు తదితరులు పాల్గొన్నారు





# హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష

**ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరి కుంట సుధాకర్ జీ**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

శ్రీ వెంకటెశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీలి మాట్లాడుతూ, హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల మరియు ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి–సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ముఖ్య అతిథి శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, మహిళా వక్త తిప్పర్తి రమాదేవి లు మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు




సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్ ,సమితి బాధ్యులు,సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు , హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించాలి

**తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్.**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్‌పరిధి నుంచి తొలగించి మున్నూరుకాపులకు అప్పగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మున్నూరుకాపు పటేల్స్ ప్రతినిధి బృందంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి.హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. అనతంతరం వి. హనుమంతరావు ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ఎండోమెంట్ పరిధిలో ఉండటంతో విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించే వరకు దేవాదాయ శాఖ ఈఓ స్థానంలో ట్రస్ట్ బోర్డు ను ఏర్పాటు చేసి మున్నూరుకాపులకు అప్పగించాలని ఆయన కోరారు. ఈ విషయంలో మున్నూరుకాపు భీష్మపితామహులు వి.హనుంతరావు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రాజారామ్, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్ కుమార్ పటేల్, పి.



పోచాలు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం శుభ సందర్భంగా ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు శుభాకాంక్షలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్‌నిజాన్ని నిర్భయంగా, నిస్వార్థంగా ప్రజల చైతన్యం కోసం తమ గళాన్ని కలంతో చూపిస్తూ వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజంలోని ఆర్థిక రాజకీయ,సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తి చూపి సమాజ శ్రేయస్సు కోరుకుంటున్న పాత్రికేయులకు,పత్రిక రంగంలో పనిచేస్తూ ,సమాజం కోసం రాత్రనక పగలనక శ్రమిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతున్న మీడియా మిత్రులకు,దేశంలో ఉన్న నలుదిక్కుల ప్రాంతాల సమాచారాన్ని క్షనాల్లో ప్రపంచమంత తెలియజేసి ప్రతి ఒక్కరికీ అన్ని విషయాలను తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్న పత్రిక సంపాదకులందరకు పేరు పేరునా నా హృదయపూర్వక శుభాకాంక్షలుజర్నలిస్టులపై దాడులు, హత్యలు, బెదిరింపులు,వేధింపులు మన దేశంలోనే ఉండకూడదని ,పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు పడకూడదని ప్రభుత్వాలు,రాజకీయాలు,మతాలు,కార్పొరేట్ మాఫియాలు జర్నలిస్టుల స్వేచ్ఛను హరించకూడదని విమర్శించే గొంతుకలపై కేసులు బనాయించడం,ఇతర దాడులతో భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి చేటు కల్గించే పరిణామాలని ఇలాంటివి జరగకూడదని కోరుకుంటున్నాను.పత్రిక స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల సమస్య కాదని,అది యావత్ సమాజపు సమస్య అని రాష్ట్ర బీసీ నేత పొలాస నరేందర్ అన్నారు41975లో విధించిన ఎమర్జెన్సీ కాలంలో పత్రికలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ ఉండేదని,వార్తలను ముద్రించే ముందే ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి వచ్చేదని,అప్పట్లో పత్రిక ధ్యేయం బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి దేశానికి విముక్తి కల్పించుటకు సంపాదకులు ఎన్నో నష్టాలను బరించి,కష్టాలను ఓర్చుకొని మరీ వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్ళారని,1993 డిసెంబర్లో ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో మే 3 వ తేదీని "ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం"గా ప్రకటించడం జరిగిందని,భారత దేశంలో కూడా నవంబర్ 16 ను "జాతీయ పత్రికా దినంగా"ఘనంగా జరుపుకుంటారని




నరేందర్ అన్నారు.

## రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**ఆర్మూర్, నీలగిరి వార్త , మే 3 :**

రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేశ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు వడదెబ్బ గురించి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉపయోగం గురించి అవగాహన కలిగిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను బస్టాండ్, పెర్కిట్, మామిడిపల్లి తదితర ప్రాంతాల్లో ప్రయాణికులకు, ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్ల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ చైర్మన్ గా డాక్టర్ బేతు గంగాధర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేశ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షుడు జింధం నరహరి, కార్య నిర్వాహణ కార్యదర్శి పట్వారి తులసీ కుమార్ లు మాట్లాడుతూ ఈ తీవ్ర ఎండల్లో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరంలో నీరు, లవణాలు తగ్గిపోవడం ద్వారా వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం శరీరంలో కోల్పోయిన ద్రవాలు, లవణాలను త్వరగా పునరుద్ధరించడంలో సహాయపడుతుందని, ఇది అలసట, తలనొప్పి, దాహం వంటి లక్షణాలను తగ్గించి శరీరాన్ని సత్వరం చురుకుగా మారుస్తుంది. ఓఆర్ఎస్ తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విద్యా గోపికృష్ణ పట్వారి, ఎస్. జి. శ్రీకాంత్, కోశాధికారి గోనె శ్రీధర్, టీజి ఆర్టీసి స్టేషన్ మేనేజర్ పి. యాదగిరి, కంట్రోలర్ శ్రీనివాస్, కానిస్టేబుల్ డి. అనిల్ లతో పాటు రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శ్రీను రాజేష్, సాయినాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# విరమణ ఉద్యోగం సేవలకు కాదు.

**విధుల పట్ల అంకిత భావంతో పని చేసిన భవాని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పదవి వీరమణ ఉద్యోగాలకి కానీ సేవలకు కాదని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని అప్పలనరసింహాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.ఎన్.వి.ఎల్. భవాని ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అదివారం మండల కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు.. .ఉపాధ్యాయు రాలుగా అనేక మంది విద్యార్థుల జీవితాలను మార్చారని పేర్కొన్నారు.



ఉపాధ్యాయ వృత్తితో పాటు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.ఇరువురు ప్రజా సేవలో మరింత సేవలు అందించాలని కోరారు. ఈ సభలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆమె చేసిన సేవలను ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు. రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజీవి, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తొర్తి సురేష్, టి.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పుట్టెడు దుఃఖంతో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి చాలా బాధాకరం..**

**వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

సిరిసిల్ల పట్టణానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు దైవదర్శనానికి వెళ్లి హైదరాబాద్ ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు బొల్లి రాజు, బొల్లి రామ్మోహన్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రాఘవరెడ్డి ప్యాక్స్ చైర్మెన్ రామ్మోహన్ రావు, సర్పంచ్ అరవింద్, శరత్ తదితరులు ఉన్నారు.









# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన నాయకులు గంగుల ప్రశాంత్ యాదవ్ సోదరుడు శ్రీకాంత్ యాదవ్ వివాహం ధర్మారంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సర్పంచ్ అరవింద్ సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, భూమా రెడ్డి, నాగుల రాజు, పొన్నం పర్షరామ్, గోపాల్, ఉప సర్పంచ్ కట్ల బీరయ్య, దాసు తదితరులు ఉన్నారు.





# గ్రీన్ ఫీల్డ్ హైవే భూమి నష్టపరిహారం డబ్బుల కోసం యువకుడిపై కత్తితో దాడి.

**హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్.?**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆస్తికి అడ్డువస్తున్నాడని కన్న తల్లికి మాయమాటలు చెప్పి యువకుడిని వేధించిన ఆటో డ్రైవర్ సదానందం.. పక్కా ప్లాన్‌తో హత్యకు కుట్ర.?స్నేహితుడి పెళ్లి ఊరేగింపులో అఖిల్ పై కత్తితో విచక్షణారహితంగా దాడి.. చేయి అడ్డుపెట్టడంతో తృటిలో తప్పిన ప్రాణాపాయం.?మృతుని భార్యతో సాన్నిహిత్యం పెంచుకుని కొడుకు వాటా కాజేసేందుకు యత్నం.. అడ్డుతిరిగిన యువకుడిపై దారుణంగా హత్యాయత్నం.?నిందితుడు సదానందంపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు.. త్వరలో రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్న గీసుగొండ సీఐ విశ్వేశ్వర్.




# 60వ డివిజన్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన.

**ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బల్దియా పరిధిలోని 60వ డివిజన్ వడ్డేపల్లిలో 15వ ఆర్థిక సంఘం హెల్త్ గ్రాంట్స్ నిధులతో రూ. 143 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవం నిర్వహించారు.అదేవిధంగా ఎస్‌బిహెచ్ కాలనీలో బల్దియా జనరల్ ఫండ్ నిధులతో రూ. 163 లక్షల అంచనా వ్యయంతో, టీచర్స్ కాలనీ ఫేజ్--1లో బల్దియా జనరల్ ఫండ్ నిధులతో రూ. 168 లక్షల అంచనా వ్యయంతో, దాస్యం ప్రణయ్ భాస్కర్ రోడ్ ప్రాంతంలో స్టాంప్ డ్యూటీ నిధులతో రూ. 130 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు డ్రైనేజ్ నిర్మాణ పనులకు వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా. కడియం కావ్య, స్థానిక వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, డీఎం హెచ్ఓ డా. అప్పయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడిగా సిద్దిపల్లి గ్రామ ఉప సర్పంచ్ సతీష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 03,నీలగిరి వార్త

పెద్దపల్లి జిల్లా,ఉప సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కమాన్‌పూర్ మండలం,సిద్దిపల్లె గ్రామ ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్ మరియు జిల్లా అధ్యక్షురాలు తలారి స్వప్న సాగర్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏకగ్రీవంగా ఎన్నిక

ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని రుచి గ్రాండ్ బ్యాంక్వెంట్ హాల్‌లో జిల్లా ఉప సర్పంచుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఉప సర్పంచులందరూ కలిసి సతీష్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానం చేశారు.సతీష్ గత కొంతకాలంగా పంచాయతీల అభివృద్ధిలో మరియు ఉప సర్పంచుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుండటంతో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఫోరమ్ నాయకులు తెలిపారు.

## ఘన సత్కారం

నియామకానంతరం ఉప సర్పంచుల ఫోరమ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి సతీష్‌ను శాలువాతో కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి మరియు జిల్లాలోని ఉప సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ,గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంలోనూ తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా




హామీ ఇచ్చారు.సిద్దిపల్లి గ్రామ ఉప సర్పంచ్ సతీష్‌కు జిల్లా స్థాయి పదవి దక్కడం పట్ల కమాన్‌పూర్ మండల ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు మరియు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కమ్మర్‌పల్లి మండలంలో రైతు వారోత్సవాలు ప్రారంభం

నీలగిరి వార్త న్యూస్ మే 3:

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా 99 రోజుల కార్యక్రమం కింద రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని.ఈ కార్యక్రమాలు మే 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు మండల వ్యాప్తంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రేపు (సోమవారం,మే 4) మండలంలోని అన్ని రైతు వేదికల వద్ద రైతు సేవలు నిర్వహించనున్నారు.ఈ సేవల సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు,వివిధ శాఖల అధికారులు పాల్గొని రైతులకు ముఖ్యమైన సూచనలు అందించనున్నారు. ముఖ్యంగా రాబోయే వానాకాలం పంటల సాగుపై మార్గదర్శకాలు, నేల ఆరోగ్య పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగం,ప్రకృతి వ్యవసాయం విధానాలు, అలాగే వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా సన్న వరి రకాల సాగుపై అవగాహన కల్పించనున్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని రైతు సోదరులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,అలాగే అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి రమ్యశ్రీ తెలిపారు.

# వారు చేస్తే న్యాయం, వీరు చేస్తే అన్యాయం

**మంత్రి వివేక్ అనుచరులు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారు - జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్..**

**జీవన విధ్వంసం బాల్క సుమన్ - జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి అబ్దుల్ అజీజ్**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మున్సిపల్ ఎన్నికల రగడతో షరతులతో కూడిన బెయిల్ మంజూరు నేపథ్యంలో ఆదివారం రామక్రిష్ణ పూర్ పోలీస్ స్టేషన్ కు హాజరైనారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాలన తీరు పై బాల్క పలు ప్రశ్నలను సంధించారు. బి.ఆర్.ఎస్ పాలనలో లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నేడు జిల్లా వ్యాప్తంగా వడ్లు తడిసి ముద్ద అవుతున్న పట్టించుకునే వారు లేరని మంత్రి వివేక్ మాట మాట్లాడటం లేదని అలాగే జిల్లా కలెక్టర్ పై వ్యాఖ్యలు చేశారు. జైపూర్ విద్యుత్ కేంద్రం ప్రభావిత ప్రాంత యువతకు రావాల్సిన ఉపాధి అవకాశాలను మంత్రి అనుచరులు పల్లీలు, పూట్నాల్ల అమ్ముకుంటున్నారని బాల్క సుమన్ మండిపడ్డారు. చెన్నూరు పట్టణంలో రహదారి విస్తరణలో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి శివాలయం వరకు రాత్రికి రాత్రే జేసీబీ లతో పోలీసులను పెట్టీ పనులు జరుపుతున్నారని అన్నారు. వ్యాపారాలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దుకాణాలను కూల్చి వేయడం మంత్రి నియంత పాలనకు ప్రతిక అన్నారు. చెన్నూరు నుండి కోటపల్లి ఇతర గ్రామాలకు వెళ్ళే ప్రజలు బై పాస్ మార్గంలో వెళ్ళే సదుపాయం ఉందని ప్రస్తుత రోడ్డు విస్తరణ అనవసరమైన పనులు అని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు 45000 ఉద్యోగాలు మంత్రి వివేక్ నిరుద్యోగులకు ఇవ్వాలని మూడు సంవత్సరాలు గడుస్తున్న మంత్రి మాట్లాడకపోవడం ఏమిటని సుమన్ ప్రశ్నించారు.




**జీవన విధ్వంసం బాల్క సుమన్ - జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అబ్దుల్ అజీజ్..**

మంత్రి వివేక్ వెంకటస్వామి పై బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు, ప్రశ్నలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అబ్దుల్ అజీజ్ ఘాటుగా స్పందించారు. ప్రజల జీవితాలను బాల్క సుమన్ పాలనలో వికసింప చేయలేదని జీవితాలను హరించడం జరిగిందని, జీవన విధ్వంసం మారుపేరు బాల్క సుమన్ అన్నారు. చెన్నూరు రోడ్డు విస్తరణ పనుల గురించి వ్యాపారులతో మాట్లాడిన అనంతరం పనులు చేయడం జరుగుతుందని అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి విలయతాండవం సమయంలో చెన్నూరు పెట్రోల్ పంప్ ప్రాంతం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ పనులు కోసం 120 మంది రెక్కాడితే గానీ డొక్క నిండని ఫుట్ పాత్ వ్యాపారుల బ్రతుకులను ఛిద్రం చేసిన ఘనత బాల్క సుమన్ సొంతం అన్నారు. నాడు చిరు వ్యాపారాల సమస్యను మానవీయ కోణంలో చూడకుండా నిరుపేదల పై ఎస్సై శివ కుమార్ తో లాఠీలు విరగోటించిన సుమన్ అత్యంత రద్దీగా కనీసం రెండు వాహనాలు వెళ్లలేని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు గురించి నేడు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. నియోజకవర్గంలో నేర సామ్రాజ్యవాదులకు, రౌడీ షీటర్ లకు క్లిన్ చిట్ ఇప్పించిన పుణ్యం సుమన్ కు దక్కుతుందని, సుమన్ అధికారిక లేఖలతో కాంట్రాక్ట్ ఉద్యోగాలను బాల్క భక్తులకు ఇప్పించింది నిజం కదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలకు కాకుండా ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చేసే కోల్ బెల్ట్ పండితులకు ఇప్పించడం ప్రజలందరికి తెలిసిందే అన్నారు. ఏదీ ఏమైనా



భయంతోనో భక్తితోనో నాడు బాల్క సుమన్ పెంచి పోషించిన కొందరు వ్యక్తులను నేడు మంత్రి వివేక్ వెంకటస్వామి అదే భయంతో పాలు పోసి పెంచడం పెద్దపల్లి పార్లమెంటు వ్యాప్తంగా కాంట్రాక్ట్ పనులు ఇవ్వడం పై నీలగిరి వార్త మరో ప్రత్యేక కథనం..

# ఇబ్బందులకు గురి కావద్దు- మున్సిపల్ కమిషనర్ రాజలింగు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిది**

ఆదివారం సాయంత్రం కురిసిన వర్షం కారణంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో పెద్ద సంఖ్యలో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం జరిగింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, పలు ప్రాంతాల్లో రాకపోకలు స్తంభించడంతో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సాయంత్రం నుండి రాత్రి వరకు తిరుగుతూ తన సిబ్బందితో పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ వర్షం, తీవ్ర గాలులు కారణంగా నెలకొన్న సమస్యలను వెనువెంటనే సాధ్యమైన మేరకు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉంటూ సేవలు అందిస్తున్నారని అవసరమైన యంత్రాలను వినియోగించడం జరుగుతుందని అన్నారు.




# కాల్పులు జరిపి బంగారం అపహరణం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బంగారం దుకాణంలో గుర్తు తెలియని దుండగులు పీఎంజే బంగారం షాపులో కాల్పులు జరిపి బంగారం అపహరించుకోని వెళ్ళిన సంఘటన కలకలం రేపింది. ఆదివారం నగర నడిబొడ్డులో ఉన్న బంగారు దుకాణంలో దుండగులు బంగారం అపహరణకి వచ్చి ఘాతకానికి పాల్పడ్డారు. యజమానులపై కాల్పులు జరిపి బంగారం ఎత్తుకెళ్లారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దుండగుల కోసం గాలిస్తున్నారు.







# కేసీఆర్ స్కీమ్‌లకే కాదు.. వైఎస్ఆర్ పథకాలకూ పాతరేస్తావా? సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటు లేఖ

కేటీఆర్ లేఖ యథాతథంగా..' రెండున్నరేళ్ల మీ అసమర్థ పాలనలో ఇప్పటికే విద్యావ్యవస్థను కుప్పకూల్చి క్షమించరాన్ని పాపాన్ని మూటగట్టు కున్నారు. ఇప్పుడు ఏకంగా ఉన్నత చదువులకు నిరుపేదలను పూర్తిగా దూరం చేసేలా విద్యార్థులకు వెన్నుపోటు పొడుస్తారా? రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు కొండంత అండగా నిలిచే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని రద్దుచేసేలా మీరు చేస్తున్న కుట్ర భయంకరమైనది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది. ఈ జీవో వచ్చిన క్షణం నుంచి విద్యార్థులకే కాదు, లక్షలాది మంది నిరుపేద తల్లిదండ్రులకు కూడా కంటి మీద కునుకు కరువైంది. పిల్లల భవిష్యత్తుపై గంపెడాశలు పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలు మీ ప్రభుత్వ దిక్కుమాలిన చర్యలు నీళ్లు జల్లుతున్నాయి. ఇప్పటికే గురుకుల వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చడంతో 142 మందికి పైగా చందమామల్లాంటి పిల్లలు తనువు చాలించారు. కనీసం సరైన భోజనం కూడా కల్పించలేని చేతకాని సర్కారు వల్ల ఇప్పటికీ వేలాది మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతూనే ఉన్నారు.తెలంగాణ వార్తలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని రాజకీయాలకతీతంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా కొనసాగించారు, విద్యార్థుల ఉన్నత చదువులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి గ్రహణం పట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలకు ఇప్పటికే గాలికొదిలేసి నాలుగు కోట్ల ప్రజలకు తీరని ద్రోహం చేశారు. చివరికి గతంలో మీ సొంత పార్టీ ప్రభుత్వం అమలుచేసిన ఫీజుల పథకానికి తూట్లు పొడవడానికి మీకు సిగ్గనిపించడం లేదా ?? ఆర్థిక స్థోమత లేని నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను ఉచితంగా అందించే ఈ పథకాన్ని సమాధి చేసేలా విడుదల చేసిన జీవో 7 ముమ్మాటికీ ఫీజు రీయింబర్స్ మెంట్ ను ఎత్తేసేందుకు తెచ్చిన చీకటి జీవో మాత్రమే. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవో 7ను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను. విద్యకోసం చేసే ఖర్చును ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టే పెట్టుబడిగా, బాధ్యతగా చూడాలే తప్ప, భారంగా భావించి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటు. కాంగ్రెస్ సర్కారు తీసుకున్న దారుణమైన నిర్ణయం వల్ల అత్యధికంగా నష్టపోయేది సమాజం లోని బడుగు, బలహీనవర్గాల పిల్లలే. రాష్ట్రవ్యాప్తంగా 2500కు పైగా నడుస్తున్న ఉన్నత విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఒక్క పైసా చెల్లించకుండా రెండున్నరేళ్లుగా తీవ్ర వేధింపులకు చేశారు.. పైగా బాకీల చెల్లింపు విషయంలో వన్ టైమ్ సెటిల్ మెంట్ పేరిట కొంతకాలం, ట్రస్ట్, టోకెన్ల పేరిట ఇంకొంత కాలం, కమిటీల పేరిట మరికొన్ని రోజులు మభ్యపెట్టారు. చివరికి అసలుకే ఎసరు తెచ్చిన మీ దివాళాకోరు విధానాన్ని చూసి విద్యార్థి లోకం తీవ్రంగా అసహ్యించుకుంటోంది . పెద్దఎత్తున బకాయిలు పేరుకుపోవడంవల్ల కళాశాలలు నడపలేక యాజమాన్యాలు బంద్ పాటిస్తే, మీ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు విజిలెన్స్ దాడుల పేరిట కళాశాలలపై బెదిరింపులకు పాల్పడ్డారు. చివరికి 1207 కోట్ల విడుదల పేరిట ఇచ్చిన టోకెన్లకు నేటికీ దిక్కులేకుండా పోయింది. వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సిన నిధులకు రెండున్నరేళ్లుగా బ్రేకులు వేయడం వెనక ఉన్న అసలు కుట్ర ఇప్పుడు స్పష్టంగా బయటపడింది.' అని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.' గత 30 నెలల్లో మూడు పైసలు కూడా విడుదల చేయని మీ ప్రభుత్వం, ఇప్పుడు విద్యార్థుల ఖాతాలో నేరుగా ఫీజులు జమవేస్తామంటే ఎవరు నమ్ముతారు. విశ్వసనీయత కోల్పోయిన మీ సర్కారు చెప్పే బూటకపు మాటలకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో జీరో వాల్యూ. 2026-27 విద్యాసంవత్సానికి తెచ్చిన మార్గదర్శకాలన్నీ.. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని శాశ్వతంగా సమాధి చేసే మరణశాసనాలుగానే కనిపిస్తున్నాయి. ఇలాంటి కొర్రీల వల్ల, తమ పిల్లలకు కళాశాలల్లో కనీసం అడ్మిషన్స్ లభిస్తాయా అనే భయం పేద తల్లిదండ్రులను వెంటాడుతోంది. గత రెండున్నరేళ్లుగా ఫీజు రీయింబర్స్ మెంట్ బాకీల వల్ల కాలేజీల్లో సర్టిఫికేట్లు ఇరుక్కుపోయి విద్యార్థులు పడుతున్న అవస్థలకు లెక్కే లేదు. విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల బారాన్ని మోపి, వారిని అప్పులు పాలు చేసే సర్కారు కుట్రలను ఎట్టిపరిస్థితుల్లో బీఆర్ఎస్ ఉపేక్షించే ప్రసక్తే లేదు. అలాగే 10 వేల కోట్ల బకాయిలు ఎప్పుడు విడుదల చేస్తారనే విషయాన్నే ప్రభుత్వం నేటికీ చెప్పకపోవడం మీ నయవంచన విధానాలకు నిదర్శనం.అసెంబ్లీ ఎన్నికల టైంలో ఇచ్చిన గ్యారెంటీలు, 420 హామీల మాట దేవుడెరుగు, చివరికి ఉన్న పథకాలను కూడా ఊడగొట్టడం మీ రెండున్నరేళ్ల అసమర్థ పాలనకు నిదర్శనం. ఓవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసినా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం దుర్మార్గం కాకపోతే మరేంటి. ఇప్పటివరకు ఒక్క ఇటుక పేర్చకుండా, ఒక్క గ్యారెంటీనీ కూడా పూర్తిగా అమలుచేయకుండా ఇన్ని లక్షల కోట్ల సొమ్ము ఎటుపోతున్నట్టో తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టి అన్నదాతల వెన్నువిరిచారు. ఇంత అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజలు చరిత్రలో ఏనాడూ చూడలేదు. రైతుబంధును ఎగ్గొట్టేందుకు పూటకో అడ్డదారులు తొక్కినట్టే, ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు రకరకాల దొడ్డిదారులు వెతకడం, పేద విద్యార్థులకు వెన్నుపోటు పొడవడమే. ఇప్పటికే మీ దద్దమ్మ పాలనలో సకల సంక్షోభాలు చుట్టుముట్టి ఆర్థికంగా చితికిపోతున్న పేద కుటుంబాలు, తమ పిల్లల ఫీజుల బారాన్ని ఎలా మోస్తాయి.. యూరియా సంక్షోభం నుంచి తప్పించుకునేందుకు యాప్ పేరిట నయా నాటకానికి తెరతీసినట్టే, ఫీజుల పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చీకటి జీవో ముసుగులో ఇంతటి నీచానికి ఒడిగట్టిన మీరు శాశ్వతంగా విద్యార్థుల దృష్టిలో ద్రోహిగానే మిగిలిపోతారు.తెలంగాణ వార్తలుప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా తెచ్చిన చీకటి జీఓను వెనక్కి తీసుకోవాలి. అప్పటివరకు మిమ్మల్ని, మీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలో ఉన్న 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పేద విద్యార్థులతో దండుకట్టి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం.. ఇప్పటికే అన్నదాతల ఆందోళనలతో అట్టుడుకుతున్న రాష్ట్రంలో దగాపడ్డ విద్యార్థుల గర్జిస్తే మీరు, మంత్రులు రోడ్లపై తిరగలేరని గుర్తుపెట్టుకోండి.' అని కేటీఆర్ హెచ్చరించారు.

# అద్భుతమైన టూల్.. 32 కోట్ల ఏళ్ల క్రితం మీ ఇల్లు ఎక్కడ ఉండేదో తెలుసుకోవచ్చు!

**కోట్ల ఏళ్ల క్రితం మీ ప్రాంతం ఎక్కడుందో చెప్పే ఆన్‌లైన్ టూల్**


**ఉట్రెక్ట్ యూనివర్సిటీ రూపొందించిన పలాయోల్యాటిట్యూడ్.ఆర్గ్**

**320 మిలియన్ సంవత్సరాల భూమి చరిత్ర, ఖండాల కదలికల విశ్లేషణ**

**పురాతన శిలల్లోని అయస్కాంత డేటా ఆధారంగా పనిచేసే టెక్నాలజీ**

**జీవ వైవిధ్యం, వాతావరణ మార్పుల అధ్యయనానికి శాస్త్రవేత్తలకు కీలకం**

కోట్లాది సంవత్సరాల క్రితం మీరు నివసిస్తున్న ప్రాంతం భూమిపై ఏ ప్రదేశంలో ఉండేదో తెలుసుకోవాలనే ఆసక్తి ఉందా? ఉట్రెక్ట్ యూనివర్సిటీ పరిశోధకులు సరిగ్గా ఇలాంటి ఆసక్తికరమైన ప్రశ్నకు సమాధానం చెప్పే ఒక అద్భుతమైన ఆన్‌లైన్ ట మీకు కావాల్సిన ప్రదేశాన్ని క్లిక్ చేయడగతాన్ని తెలుసుకోవచ్చు. ఖండాల కదలిక, భూమి ధ్రువాల మారాతన శిలల్లో నిక్షిప్తమైన భూమి అయస్కాంత క్షేత్ర సమాచారాన్ని (పాలియోమాగ్నెటిక్ డేటా), టెక్టోనిక్ ప్లేట్ల కదలికల నమూనాలతో కలిపి రూూగ్రఫీ మోడల్" ను ఉపయోగించారు. ప్రపంచమంతా 'పెంజియా' అనే ఒకే సూపర్ ఖండంగా ఉన్నప్పటి నుంచి జరిగిన మార్పులను ఈ టూల్ విశ్లేషిస్తుంది. ఉదాహరణకు, 245 మిలియన్ సంవత్సరాల క్రితం నెదర్లాండ్స్ దేశం, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ ఉన్న అక్షాంశం వద్ద ఉండేదని, అక్కడ ఉష్ణమండల వాతావరణం నెలకొని ఉండేదని ఈ పరిశోధన ద్వారా తెలిసింది.కేవలం కాలక్షేపం కోసమే కాకుండా, శాస్త్రవేత్తలకు, ముఖ్యంగా పురాజీవ శాస్త్రవేత్తలకు ఈ టూల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. శిలాజాలు దొరికిన ప్రాంతాల నాటి కచ్చితమైన ఉనికి, వాతావరణ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా.. జీవ వైవిధ్యం ఎలా స్పందించింది, సామూహిక వినాశనాలు ఎందుకు జరిగాయి అనే అంశాలపై మరింత లోతైన అధ్యయనాలు



చేసేందుకు వీలు కలుగుతుంది. ఎవరైనా సులభంగా వాడేలా రూపొందించిన ఈ టూల్, మన గ్రహం ఎంత నిరంతరం మారుతోందో కళ్లకు కడుతుంది.